**<u>Cash less</u>** <u>Awareness Program from 07-02-2017 to 09-02-2017</u>














# నగదు రహిత లావాదేవీలపై అవగాహన అవసరం

**గుడుపల్లె :** నగదు రహిత లావాదేవీలపై ఆవగాహన పెంచుకోవాలని కడా ఎస్వో శ్యాంప్రసాద్ విద్యార్థులకు సూచించారు. మంగళవారం భాషాభవనం సమావేశ మందిరంలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నగదు రహిత లావాదేవీలపై అధ్యాపకులకు, విద్యార్థులకు సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కడా ఎస్వో మాట్లాడుతూ ఆధునిక కాలంలో నగదు రహిత లావాదేవీలు ఒక భాగంగా మారాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు నగదు రహిత లావాదేవీలకు మారాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఈ దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. నగదు రహిత లావాదేవీలు బ్యాంకులతో అనుసంధానమై ఎలా జరుపుకోవాలో తెలియజేశారు. పెద్దనోట్లు రూ. 500, రూ. 1000 రద్దు తర్వాత ప్రజలు నగదు కోసం




మాట్లాడుతున్న కడా ఎస్వో, సమావేశానికి హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

అనేక ఇబ్బందులు పడ్డారని, భవిష్యత్తులో నోట్లు రద్దైనా నగదు రహిత లావాదేవీలపై అవగాహన ఉంటే ఎలాంటి సమస్య ఉండదన్నారు. విద్యార్థులు నగదు రహిత లావాదేవీలపై ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏకే వేణుగోపాల్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు గోపాల్, కలైఅరసొ, కేశవమూర్తి, దిలీప్, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Wed, 08 February 2017
epaper.andhrajyothy.com//c/16695391

# నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలి

**గుడుపల్లె:** నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలని కడా ప్రత్యేక అధికారి శ్యాంప్రసాద్ సూచించారు. మంగళవారం ద్రవిడ వర్సిటీని భాషా భవనంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వర్సిటీ అధ్యాపకులకు, విద్యార్థులకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన నిర్వహించారు. ఆధునిక కాలానికి అనుగుణంగా నగదు లావాదేవీలకు మారాలన్నారు. నగదు రహిత లావాదేవీలతో సమాజం అవినీతికి చోటు లేకుండా చేస్తుందన్నారు. బ్యాంకులలో నగదు లావాదేవీలను చేయడంపై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాలలో కూడా నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




ద్రవిడ వర్సిటీలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కడా ఎస్వో

**రహిత లావాదేవీల పై సదస్సులు**

గ్రామాలలో బుధవారం నుంచి నగదు రహిత లావాదేవీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం అగరం, గుండ్ల సాగరం, గురువారం సి. బండపల్లె, 64 పెద్దూరు గ్రామ పంచాయతీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

సాక్షి Wed, 08 February 2017
epaper.sakshi.com//c/16697944

# నగదు లావాదేవీలపై అవగాహన అవసరం

**గుడపల్లె** : గ్రామీణ ప్రజలు నగదు లావాదేవీలపై అవగాహన పెంచుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎకే వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అగరం, గుండ్లసాగరం గ్రామాల్లో ప్రజలకు నగదు లావాదేవీలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నగదు రహిత లావాదేవీలకు మారాల్సిన అవసరం ఉంద న్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫిసర్‌లు గోపాల్ కలైరసి, కేశవమూర్తి, దీలిప్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



నగదు లావాదేవీలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆంధ్రజ్యోతి Thu, 09 February 2017
epaper.andhrajyothy.com//c/16726722

# నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలి




ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో మాట్లాడుతున్న వీసీ ఆచార్య సత్యనారాయణ

**గుడుపల్లె** : గ్రామీణ ప్రజలకు నగదు రహిత లావాదేవీలపై అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించేందుకు కృషి చేయాలని ద్రావిడ వర్సిటీ ఆచార్య సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ అధికారులు, వలంటీర్లను సూచించారు. గురువారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అధికారులు, వలంటీర్లు శాంతిపురం మండలంలోని గ్రామాల్లో నగదు రహిత లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బయలుదేరే ముందు వీసీ జెండా ఊపి ప్రారంభించారు. నగదు రహిత లావాదేవీలతో క్రయ విక్రయాలు జరపడం వల్ల సమయం ఆదా అవుతుందన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య తిరుపతిరావు, డిప్యూటీ రిజిస్ట్రార్ మాధవనాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎకే వేణుగోపాల్‌రెడ్డి, ప్రోగ్రాం ఆఫిసర్‌లు కేశవమూర్తి, వన్యగోపాల్, జయలలిత, కలైఅరసి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 10 February 2017
epaper.andhrajyothy.com//c/16827095